

మెట్‌పల్లి: ఆటోలో ప్రయాణిస్తున్న మహిళ కు స్వీటు తినిపిస్తున్న పోతారపు రమేశ్



ఇబ్రహీంపట్నం: గోదూర్ గ్రామంలో పటాకులు కాల్చి, స్వీటు తినిపిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



వెల్గటూర్: మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

# బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై హర్షాతిరేకాలు

- అన్నివర్గాలకు అండగా మ్యానిఫెస్టో
- మండల కేంద్రాలు, గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు
- పటాకులు కాల్చి స్వీట్ల పంపిణీ



సారంగాపూర్ : పటాకులు కాల్చి సంబురాలు జరుపుతున్న నాయకులు

ధర్మపురి, అక్టోబర్ 15: బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అద్భుతమని కరీంనగర్ డీసీఎమ్మెస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రకటించిన సందర్భంగా పట్టణంలోని నంది చౌక్ వద్ద బీఆర్ఎస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. మ్యానిఫెస్టో ప్రకటించగానే ఆనందోత్సాహాలతో నాయకులు నంది కూడలి వద్దకు చేరుకున్నారు. అక్కడున్న ప్రజలకు స్వీట్లు పంచి పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ కాంగ్రెస్ దిమ్మ దిరిగేలా మ్యానిఫెస్టో రూపొందించారన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అఖండ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, జడ్పీటీసీ బత్తిని అరుణ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు అనంతుల విజయలక్ష్మి, అయ్యోరి వేణు, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు మొగిలి శేఖర్, ఆకుల రాజేశ్, కో ఆప్షన్ సభ్యులు అలీం, వసంత్, నాయకులు సంగి శేఖర్, భారతపు గుండయ్య, అనంతుల లక్ష్మణ్, అక్కనపల్లి సురేందర్, సాంబమూర్తి, గడ్డం బాలరాజు, భగవంతరావు, సయ్యద్ ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్, అక్టోబర్ 15: సీఎం కేసీఆర్ చెప్పిందే చేస్తరు.. చేసేదే చెబుతారని సారంగాపూర్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గుర్రాల రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రకటించడంపై బీఆర్ఎస్ మండల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో పటాకులు కాల్చి సంబురాలు నిర్వహించారు. జై కేసీఆర్, జై కవిక్క, జై సంజయ్ కుమార్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు.

కొడిమ్యాల, అక్టోబర్ 15: బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో అమలుపై ఆదివారం మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని అంగడి బజార్‌లో పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో ప్రకటన అన్ని వర్గాలకు అండగా ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, వైస్ ఎంపీపీ ప్రసాద్, సర్పంచులు ఏగర్ల తిరుపతి, చెక్కపల్లి స్వామిరెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ అంకం రాజేశం, నాయకులు ఏలేటి నర్సింహారెడ్డి, బొడ్డు రమేశ్, గంగుల మల్లేశం, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, కొలాపురం రమేశ్, కాయిత రాజు, దొంతరవేణి దేవయ్య, రాచకొండ చంద్, స్వామి, అకునూరి మల్లయ్య, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి, అక్టోబర్ 15: మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు పటాకులు కాల్చి స్వీట్లు పంచుకుని సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జలంధర్, ఎంపీపీ శంకరయ్య, ఏఎంసీ చైర్మన్ హన్మాండ్లు, వైస్ ఎంపీపీ సత్తయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్, కో ఆర్డినేటర్ గంగాధర్, ఏఎమ్‌ం వైస్ చైర్మన్ లింగారెడ్డి, ఉప సర్పంచ్ రాజశేఖర్ పాల్గొన్నారు.

వెల్గటూర్, అక్టోబర్ 15: వెల్గటూర్, ఎండపల్లి మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. పటాకులు కాల్చుతూ సంబురాలు చేసుకున్నారు. అనంతరం పార్టీ నాయకులు పత్తిపాక వెంకటేశ్, సింహాచలం జగన్ మాట్లాడుతూ, తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరిగే విధంగా సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోను రూపొందించారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు చల్లూరి రాంచందర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, యువత అధ్యక్షుడు బిడారి తిరుపతి, బీసీ సెల్ అధ్యక్షుడు తిరుపతి, మైనార్టీ అధ్యక్షుడు ఎండీ సలీం, అసంఘటిత కార్మిక అధ్యక్షుడు సీగిరి ఆనంద్, కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ నారాయణరావు, సీనియర్ నాయకులు బొడ్డు రామస్వామి, కునమల్ల లింగయ్య, మూగల సత్యం, పోడేటి రవి, సంకోజు తిరుమలాచారి, సర్పంచులు బోడకుంటి రమేశ్, అనుమాండ్ల తిరుపతి, మారం జలేంధర్ రెడ్డి, గందం లక్ష్మీనారాయణ, నాయకులు పడిదం మొగిళి, నక్క రవితేజ, దావుల లక్ష్మణ్, బిటుకు శ్రీహరి, పూదరి రాజేందర్, రాజు, సతీశ్, బత్తిని భరత్, బందెల నర్సయ్య, మూగల సతీశ్, బచ్చల కుమార్, కుంటాల రాజు, కోల చరణ్, ఎండీ రహీం, శ్రీధర్, మల్లేశ్, కూస మధూకర్, మోత్కూరి శేఖర్, సంగ రమేశ్, మ్యాకల రాజేశం, మ్యాకల అంజి, అరికిల్ల మహేందర్, రెడ్ల కృష్ణ, జాడి లక్ష్మీరాజం, రామయ్య, బాబురాజ్, చిరంజీవి, బూరగడ్డ మౌనిక, జాడి దుశ్యంత, వెంకటేశ్, రాజేశ్ తదితరులు ఉన్నారు.

పెగడపల్లి, అక్టోబర్ 15: మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పటాకులు పేల్చి నాయకులు, స్వీట్లు పంచి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు లోక మల్లారెడ్డి, బండి వెంకన్న, యూత్ అధ్యక్షుడు సొల్లేటి సంతోష్, నాయకులు సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్, కరుణాకర్‌రావు, స్వామి, రాజు, ప్రవీణ్‌రావు, అంజయ్య, లక్ష్మణ్, రహీం, గంగాధర్, తిరుపతి, సాగర్‌రావు, లోకేశ్‌యాదవ్, లక్ష్మీనారాయణ, ప్రదీప్, విజయ్‌యాదవ్, శ్రీనివాస్, వీరేశం, రాజశేఖర్‌గౌడ్, వెంకటేశం, సుధాకర్, లచ్చయ్య, ఆనందం, బాబు, మహేందర్, పద్మ, గంగవ్వ తదితరులున్నారు.

కోరుట్ల రూరల్, అక్టోబర్ 15: మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామంలో జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ గుగ్గిల్ల సురేశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గోపు ప్రశాంత్, పార్టీ శ్రేణులు, ఎనుగందుల సత్యనారాయణగౌడ్, అచ్చ చంద్రశేఖర్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మారుతీనగర్, అక్టోబర్ 15: సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోను విడుదల చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు ఆదివారం పటాకులు కాల్చి, స్వీట్లను పంచి పెట్టి నృత్యాలు చేస్తూ సంబురాలు జరుపుకున్నారు. సంక్షేమ పథకాలతో రానున్న ఎన్నికల్లో గులాబీ బావుటా ఎగురవేయడం ఖాయమని ఆనందంతో నృత్యాలు చేశారు. మెట్‌పల్లి పట్టణంలోని పాత బస్టాండ్‌లో తెలంగాణ జాగృతి యూత్ వింగ్ అధ్యక్షుడు పోతారపు రమేశ్ వృద్ధులు, ఆటోలో ప్రయాణిస్తున్న మహిళలకు స్వీట్లు పంచిపెట్టి సంతోషం వ్యక్తం చేశారు. అంతకు ముందు బీఆర్ఎస్ మెట్‌పల్లి పట్టణ, మండలాధ్యక్షులు చంద్రశేఖర్‌రావు, నల్ల తిరుపతిరెడ్డి, ఎంపీపీ మారు సాయిరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు చేసుకొని స్వీట్లు తినిపించుకున్నారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి, అక్టోబర్ 15: కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, ఎంపీపీ దోనకంటి ఉమాదేవి, రాజరత్నకర్‌రావు అన్నారు. ఆదివారం కట్లకుంట గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు వేయాలని ప్రచారం చేపట్టారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ చల్మెడ లక్ష్మీనర్సింహారావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం, సర్పంచ్ గడ్డం నారాయణరెడ్డి, ఎంపీటీసీ పన్నాల లావణ్య, రాజేశ్వర్‌రెడ్డి, కేడీసీసీ మిట్టపెల్లి రమేశ్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు షేక్ హైమద్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఉదగిరి రమ్య, ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్, జీర్డ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంగడి ఆనంద్‌కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్, అక్టోబర్ 15: రానున్న శాసనసభ ఎన్నికల దృష్ట్యా బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకటించడంపై ఆదివారం రాఘవపేట గ్రామంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రేణులు సంబురాలను జరిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద పటాకులు కాల్చడంతో పాటు, గ్రామస్తులకు స్వీట్లు పంచిపెట్టారు. ఇక్కడ నాయకులు రవికుమార్, నగేశ్, రాకేశ్, గణేశ్, లక్ష్మీనారాయణ, రమేశ్, రవి, రాజేశ్, స్వామి, రాము, లక్ష్మణ్, అశోక్, హరీశ్, తిరుపతి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 15: గోదూర్ గ్రామంలో సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టో ప్రకటించడంపై బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జాజాల జగన్‌రావు ఆధ్వర్యంలో ఆదివారం పటాకులు కాల్చి, స్వీట్లు పంచిపెట్టుకున్నారు. కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల, అక్టోబర్ 15: బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై పట్టణ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోను రూపొందించారని స్వీట్లు పంచి, పటాకులు కాల్చి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మపురి రూరల్, అక్టోబర్ 15: బుగ్గారం మండలకేంద్రంలో పార్టీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. బుగ్గారం కూడలి వద్దకు చేరుకొని ప్రజలకు స్వీట్లు పంచి, పటాకులు కాల్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గాలిపెల్లి మహేశ్, మండల కో ఆప్షన్ సభ్యుడు రెహమాన్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మల్యాల, అక్టోబర్ 14: మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు జనగాం శ్రీనివాస్, మద్దుట్ల గ్రామంలో బోయినపల్లి మధుసూదన్‌రావు నేతృత్వంలో సంబురాలు నిర్వహించారు. పటాకులు కాల్చి, స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



మల్లాపూర్ : రాఘవపేటలో నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కోరుట్ల : సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు



కొడిమ్యాలలో